International Journal of Academic Research
ISSN: 2348-7666 Vol.2, Issue-3(3), July-September, 2015
*Impact Factor: 1.855*

# జాతీయోద్యమంలో తెలుగు పత్రికలు – ప్రజా చైతన్యం

డా.డి.కె.ప్రభాకర్
తెలుగు అధ్యయన శాఖ
బెంగళూరు విశ్వవిద్యాలయం
బెంగళూరు – 56
చరవాణి – 07795444919

## నేపథ్యం

మానవుడు సంఘజీవి. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అవసరమయినట్లే సమాజంలో జరిగే సంఘటనల సమాచారాన్ని గ్రహించడం, తనకు తెలిసిన సమాచారాన్ని మరొక చోటికి చేరవేయడం ఆనాటి నుండి నిత్యకృత్యంగా నడుస్తూ వస్తున్న సంగతి. అంటే "సమాచార చేరవేత" ప్రక్రియ మానవుడి అనుదిన జీవితంలో ఒక విడదీయరాని ముఖ్యాంశమయిందని చెప్పొచ్చు. మానవుడు తనచుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న పరిణామాల్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తనకు తెలిసిన విషయాల్ని ఇతరులకు చెప్పడానికి లేక తెలియజేయడానికి ప్రయత్నిస్తాడు. సమాచార చేరవేత క్రియ మానవ జాతికి లభించిన సహజసిద్ధ వరం. పశుపక్షాదులలో కూడా ఈ తరహా ప్రక్రియ అమలులో ఉన్నప్పటికీ మానవుల్లా అవి మాట్లాడుకోవటం, ఆలోచించడం చేయలేవు. ఏది ఏమైనప్పటికీ ఈ రెండు క్రియలు ప్రకృతిలో మానవుడికొక్కడికే పరిమితమవ్వడం ప్రకృతి మానవజాతికి ప్రసాధించిన ప్రత్యేక వరమని చెప్పవచ్చు.

ఆదిమానవుడి ఆటా, పాట జానపద కళారూపాల ఆవిర్భావానికి మూలకారణమయినట్లే మానవుడు కనుగొన్న 'లిపి' జర్నలిజం లేదా పత్రికా రచన ప్రక్రియకు బీజాలు వేసింది. లిపి ఆవిర్భవించింది మొదలు సమాచారం ఇతరులకు అందజేసే ప్రక్రియ మొదలయింది. అయితే అధునిక సాహిత్య ప్రక్రియల అభివృద్ధికి పారిశ్రామికాది విప్లవాలు ఏవిధంగా దోహదకారులయ్యాయో 'జర్నలిజానికి' కూడా అదే తరహా విప్లవాలు ఒక స్పష్టమయిన రూపాన్నిచ్చాయని తెలుస్తుంది. ఆధునిక భావజాలానికి పుట్టినిల్లయిన ఐరోపాదేశాలే పత్రికా రచనా ప్రక్రియక్కూడా మూలస్థానాలయ్యాయి. అయితే జొహెన్ గూటెన్ బర్గ్ (1400–1468) అచ్చుయంత్రాన్ని కనిపెట్టడంతో పత్రికారంగంలో కనీవినీ ఎరుగని రీతిలో మార్పులు వచ్చాయి. పత్రికారచన ప్రపంచ దేశాలకి విస్తరించింది.

క్రీ.పూ.అయిదో శతాబ్దం ప్రాంతంలో రోమన్ సామ్రాజ్యాధినేత జూలియస్ సీజర్ తన పాలనాప్రాంతంలోని నగర వీధుల్లో "అక్టడ్యూరా"ల్ని వేయించినట్లే మనదేశంలో క్రీ.పూ. మౌర్యచక్రవర్తి అశోకుడు తన పాలనా నిర్ణయాల్ని శిలల మీద చెక్కించి పాలనా ప్రాంతం నలుమూలలా ప్రతిష్టింపచేశాడు. వీళ్ల కాలంలోనే "వార్తాహరుల్ని" నియమించినట్లు చాణుక్యుడు 'అర్థశాస్త్రం'లో పేర్కొన్నాడు. అయితే మనదేశంలో మొగలాయి చక్రవర్తుల పాలన పత్రికా రచనకు ప్రాణం పోసిందని చెప్పొచ్చు. వీళ్ల కాలంలో "న్యూస్‌లెటర్స్"ని విస్తృతంగా వాడారు. ఈ న్యూస్ లెటర్స్‌ని 'వహకినియాస్"లు అని పిలిచేవారు. అటు తర్వాత కొన్నాళ్లకు ఆంగ్లేయుల జోక్యంతో పత్రికలకు ఒక స్పష్టమైన రూపం వచ్చింది.

## జాతీయోద్యమంలో తెలుగు పత్రికలు

ఆంధ్రదేశంలో రాజకీయ చైతన్యాన్ని, దేశభక్తిని చాటడంలో తెలుగు పత్రికలు ప్రధాన పాత్రను నిర్వహించాయి. నిజంగా చెప్పాలంటే తెలుగు జాతిని తట్టి మేల్కొల్పింది పత్రికలే. తెలుగు ప్రజలలో సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కలిగించడంలో పత్రికల పాత్ర అద్వితీయమైనది. అనాటి పత్రికలు ముఖ్యంగా కొన్ని ప్రధాన లక్ష్యాల్ని నెరవేర్చాయి. అవి –

- సమకాలీన పరిస్థితులకు అనుగుణమైన మనోభావాలను ప్రజల్లో రేకెత్తించాయి.
- తెలుగు ప్రజల్లో జాతీయ దృక్పథాన్ని, దేశభక్తి భావాన్ని ప్రేరేపించాయి.
- అధునిక విజ్ఞాన అంశాల పట్ల ప్రజల్లో ఆసక్తిని కలిగించాయి.
- తెలుగు భాషా సాహిత్యాల పట్ల ఆసక్తిని, అభిమానాన్ని పెంపొందించి సాంస్కృతిక రంగంలో మనమెవ్వరికీ తీసిపోమన్న ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి.

తెలుగులో తొలి పత్రిక ఏది? ఎప్పుడు ప్రారంభమయింది? అన్న విషయంలో కొన్ని వివాదాలున్నాయి. కారణం 19వ శతాబ్దం మూడో దశకంలోని ఘటనలనూ, పరిణామాలనూ మన పూర్వీకులు ఖచ్చితంగా నమోదు చేయలేక పోయారు.

**సత్యదూత**: తెలుగులో మొదటిసారిగా ప్రచురించబడిన పత్రిక 'సత్యదూత'. అయితే ఇది వివాదాంశమని కొందరు వాదించారు. 1835లో బళ్లారి క్రైస్తవ మిషనరీలు మద్రాసు నుండి సత్యదూత అనే మత పత్రికను ప్రారంభించారనీ అదే తొలి తెలుగు పత్రికవుతుందని విష్ణుభట్ల సూర్యనారాయణ, నిడదవోలు వెంకట్రావు, నార్ల వెంకటేశ్వరరావు లాంటి ప్రముఖులు అభిప్రాయపడ్డారు. అయితే నేటికీ దీనికి సంబంధించిన ప్రతులు లభ్యం కాలేదు. క్రైస్తవ మిషనరీలు పత్రికల్లో సాగిస్తున్న కృషికి ప్రతిస్పందనగా ఆంధ్రులు కూడా మొదట పత్రికలను మత ప్రచారానికే వినియోగించుకున్నారు. వంగదేశంలో రాజారామమోహన్‌రాయ్ వంటి వారు కూడా తమ పత్రికలో ఉపనిషత్తుల గురించి, వేదాల గురించి రాసేవారు. క్రైస్తవులు ఆనాడు చేస్తున్న మత ప్రచారాన్ని ఎదుర్కోవడానికి వారు అలా చేయక తప్పిందికాదు. తెలుగు పత్రికల్లో హిందూమత ప్రచారం ప్రతిక్రియగానే జరిగింది తప్ప హిందూ మతమే గొప్పదన్న గర్వభావంతోనో, మతోన్మాదంతోనో సాగింది కాదు.

దాదాపుగా 1840లో వెలువడిన 'వృత్తాంతిని' 1842 జూన్ 8న మద్రాసు నుండి ప్రారంభమైన వర్తమాన తరంగిణి, పాశ్చాత్యుడు తెల్లదొరల్లో గొప్ప తెలుగు పండితుడని పేరొందిన జె.ఎడ్మండ్ షార్కీ 1848లో ప్రారంభించిన హితవాది, 1852లో 'సంవాద కౌముది', 1863లో శ్రీయక్షణి, 1864లో తత్వబోధిని లాంటి పత్రికలు ఎంతోకొంత హిందూమత ప్రచారం సాగించిన మాట వాస్తవం. సుప్రసిద్ధ సంఘసేవకుడయిన తెలుగవాడు – గాజుల లక్ష్మీ నరసుచెట్టి ఇంగ్లీషులో 'క్రీసెంట్' పత్రికను ప్రచురించాడు. ఈ పత్రిక ఒక పక్క దేశీయుల అభివృద్ధికి కృషిచేస్తూ మరోపక్క మిసనరీలు, ప్రభుత్వ ఉద్యోగులు మొదలయిన వాళ్ల అన్యాయాలను విమర్శిస్తూ ఉండేది. అందువల్ల ఈ పత్రికపై బ్రిటీషు ప్రభుత్వానికి కోపం ఎక్కువగా ఉండేది. "ఆంధ్ర" పదం మొదట ఉంచి పత్రికకు 'ఆంధ్ర భాషా సంజీవిని' (1871-99) అన్న పేరుతో కొక్కొండ వెంకటరత్నం ప్రారంభించారు. ఈ పత్రికలో ప్రాచీన సంస్కృతిని ప్రస్తుతించే వ్యాసాలు, సాహిత్య చర్చా వ్యాసాలు, సామాజిక రాజకీయ వివాదాంశాలు, గ్రంథ సమీక్షలు, స్త్రీ విద్యను వ్యతిరేకించడం, వితంతు వివాహాల ఖండన వంటి విషయాల్ని ప్రచురించేది.

1872లో ఉమారంగనాయకులు సంపాదకత్వంలో మచిలీపట్నం నుండి కొత్తరకం పత్రిక వెలువడింది. ఈ పత్రిక పైన తెలిపిన పత్రికలకంటే భిన్నమైంది. ఈ పత్రిక తొలిసారిగా శాస్త్రము, భాష, మతము, పద్యము, నీతి, వ్యవసాయము, దోహదము, వర్తకము, కళలు, విద్యావిషయాలు, పురాతన స్థితులు, విగ్రహారాధన, కులతత్వం, స్త్రీ విద్య, స్త్రీ పునర్వివాహం మొదలైన విషయాలను చర్చించి అభ్యుదయ దృక్పథాన్ని కనబరించింది. తెలుగు ప్రజల్లో గొప్ప చైతన్యం తీసుకువచ్చింది. ఈ పత్రిక తెలుగు పత్రికలకొక కొత్త ఒరవడిని చూపింది.

**కందుకూరి వీరేశలింగం – పత్రికలు**

కందుకూరి వీరేశలింగం ఎంత గొప్ప సంఘసంస్కర్తో అంత ఆదర్శప్రాయుడైన పత్రికా రచయిత కూడా. ఈయన 1874లో ప్రారంభించిన 'వివేక వర్ధని' పత్రిక తెలుగు పత్రికా రంగంలో నవశకాన్ని ఆవిష్కరించిందంటే

అతిశయోక్తి ఎంతమాత్రము కాదు. ఆయన 'హాస్యసంజీవని' పత్రిక ద్వారా ఆనాటి సమాజంలో కొనసాగుతున్న దురాచారాలను, మూఢవిశ్వాసాలను ఖండించడానికి స్త్రీలలో విద్యావ్యాప్తిని పెంపొందించడానికి, వితంతు వివాహ ప్రాధాన్యాన్ని ప్రచారం చేయటానికి వీరేశలింగం పత్రికను ఆయుధంగా వాడుకున్నారు. వీరేశలింగం 'సతీహిత బోధిని' పత్రకను కేవలం మహిళాలోక పునరుజ్జీవనానికి అంకితం చేశారు. 19వ శతాబ్దంలో స్త్రీలు బలహీన వర్గంతో సమానం. ఈ బలహీన వర్గ శ్రేయస్సు కోసం ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఆయన పత్రికల ద్వారా కృషి చేశారు. కందుకూరి స్థాపించిన పత్రికలు సాంఘిక మత సంస్కరణలతో పాటు సాంస్కృతిక రాజకీయ చైతన్యానికి ఎంతగానో కృషిచేశాయి.

నెల్లూరు నుంచి శ్రీ పూండ్ల రామకృష్ణయ్య 1885–1909 మధ్య వెలువరించిన 'అముద్రిత గ్రంథ చింతామణి' పత్రిక ఆనాటి తెలుగు పాఠకుల్లో తెలుగు భాషాసాహిత్యాలపై అమితమైన ఆసక్తిని రేకెత్తించింది. ఈ పత్రిక అమూల్యమైన ప్రాచీన గ్రంథాలను పునర్ముద్రించి పాఠకులకు అందజేసింది. ఆనాడే నవలల పోటీని నిర్వహించి చరిత్ర సృష్టించింది. 1885లో మద్రాసులో ఎ.పి.పార్థసారథి నాయుడు సంపాదకత్వంలో ఆంధ్రప్రకాశిక అనే రాజకీయ వారపత్రిక వెలువడింది. ఇదే కాలంలో 'శశిరేఖ, రసికోల్లాసిని' అనే పత్రికలు వెలువడ్డాయి. ఇవన్నీ ఆంధ్రలో రాజకీయ చైతన్యానికి తోడ్పడ్డాయి.

20వ శతాబ్దం ప్రారంభం నాటికే తెలుగు పత్రికల స్వభావంలో మౌలిక మార్పు వచ్చింది. ఈ శతాబ్దం ప్రారంభంలో దాదాపు పత్రికలన్నీ జాతీయ దృక్పథానికీ, ఆంధ్రాభిమానానికీ, దేశభక్తి స్ఫూర్తికీ ప్రాధాన్యం ఇవ్వసాగాయి. ఇంకొంచెం స్పష్టంగా చెప్పాలంటే జాతీయ ఉద్యమం అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా తెలుగు పత్రికలు స్పందించసాగాయి. ఈ విషయంలో అనన్యమైన సేవచేసి చరితార్థతను సంపాదించిన **కృష్ణా పత్రికను** సంస్మరించకుండా ఉండలేము. 1902 ఫిబ్రవరి 01న కృష్ణా పత్రికను కొండా వెంకటప్పయ్య, దాసు నారాయణరావు సంయుక్త సంపాదకత్వంలో బందరు నుంచి వెలువడింది. అనంతరం సుప్రసిద్ధ సంపాదకుడు ముట్నూరి కృష్ణారావు ఆ పత్రిక బాధ్యతలను 1905లో చేపట్టి తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని, సాహిత్యాభిలాషను, స్వేచ్ఛా భావాలను కలిగించారు. ఆయన రాసిన సంపాదకీయాలు తెలుగు పాఠకులను ఉర్రూతలూపేవి. బిపిన్ చంద్రపాల్‌చే నడిచే **న్యూఇండియా** పత్రిక కృష్ణారావును గొప్పగా ప్రభావితం చేసింది. కృష్ణారావు, బిపిన్ చంద్రపాల్‌తో కలిసి వంగదేశ పర్యటన అనంతరం స్వదేశీ ఉద్యమం స్ఫూర్తితో "కృష్ణా స్వదేశీ ముద్రాక్షరశాల" పేరుతో స్వయంగా ఏర్పాటు చేసి, జాతీయ స్ఫూర్తితో నూతన చైతన్యంతో కృష్ణా పత్రికను నిర్వహించారు.

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు 1908లో బొంబాయిలో '**ఆంధ్ర పత్రిక**' అనే వార పత్రికను ప్రారంభించారు. తర్వాత 1914 సంవత్సరంలో మద్రాసు నుంచి దినపత్రికగా మార్చారు. గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అవటపల్లి నారాయణరావు, చల్లా శేషగిరిరావు వంటి ఆంధ్రోద్యమ నిర్మాతలు, గాంధేయవాదులు ఇందులో పనిచేశారు. ఆంధ్ర రాష్ట్రోద్యమానికి, తెలుగు భాషా సాహిత్యాలకు, జాతీయ భావాల వ్యాప్తికీ ఈ పత్రిక చేసిన కృషి అనన్య సామాన్యం. 1925లో కొమ్మూరి వెంకట్రామయ్య తెనాలి నుంచి 'వార్త' దినపత్రికను ప్రారంభించారు. 1922లో జస్టీసు పార్టీవారు గుట్టి రాఘవయ్య నాయుడు సంపాదకత్వంలో 'న్యాయదీపిక' అనే దినపత్రికను నడిపారు. 1938లో '**ఆంధ్రప్రభ**' దిన పత్రికను రామనాథ గోయెంకా స్థాపించారు. ఈ పత్రికకు ఖాసా సుబ్బారావు తొలి సంపాదకులు. ఆ తర్వాత న్యాపతి నారాయణమూర్తి 1942 వరకూ పనిచేశారు. ఆయన తర్వాత నార్ల వెంకటేశ్వరరావు సంపాదకులుగా పనిచేశారు. ఈయన కాలంలో ఆంధ్రప్రభ దినపత్రిక సర్ణయుగంగా పేర్కొనవచ్చు. ఆంధ్ర పత్రిక – ఆంధ్రప్రభ దేశ స్వాతంత్ర్యం కోసం, ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం విశేష కృషి చేశాయి.

తెలంగాణ ప్రాంతంలో ప్రజల్లో గొప్ప రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన పత్రిక "**గోల్కొండ**". మాడపాటి హనుమంతరావు 1925లో గోల్కొండను పక్ష పత్రికగా ప్రారంభించారు. అనంతరం సురవరం ప్రతాపరెడ్డి నేతృత్వాన తెలంగాణాలో ఆంధ్రోద్యమానికి ఎనలేని కృషి చేసింది. ఆంధ్రోద్యమానికి, జాతీయోద్యమానికి గోల్కొండ పత్రిక ఆయువుపట్టుగా చారిత్రాత్మకమైన సేవ చేసింది. ఆంధ్ర పత్రిక అధినేత 1924లో '**భారతి**' అనే మాస పత్రికను

ప్రారంభించారు. ఇది తెలుగు భాషా సాహిత్యాల వికాసానికే కాక చరిత్ర పరిశోధనా రంగానికి సైతం తోడ్పడింది. దాదాపు ఇదే కాలంలో కొంపెల్ల జనార్ధనరావు సంపాదకత్వాన 'ఉదయిని', విశ్వనాథ సత్యనారాయణ సంపాదకత్వాన 'జయంతి', పాటిబండ్ల మాధవశర్మ నేతృత్వాన 'వీణ' ముద్దుకృష్ణ సంపాదకత్వంలో 'జ్వాల' పత్రికలు తెలుగువారి భాషా సాహిత్య వికాసాలకు ఎంతగానో కృషి చేశాయి.

### ముగింపు

పందొమ్మిది, ఇరవయ్యవ శతాబ్దాలలో పత్రికా రంగంలో చెప్పుకొదగ్గ పరిణామాలే చోటు చేసుకున్నాయి. పత్రికల సంఖ్య బాగా విస్తరించింది. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. గ్రాంథిక భాష స్థానంలో క్రమంగా ప్రజా వ్యవహారిక భాష చోటు చేసుకుంది. జాతీయోద్యమ కాలంలో వచ్చిన తెలుగు పత్రికలు ఆంధ్రుల రాజకీయ, సామాజిక, సాంస్కృతిక జీవనంలో ఒక భాగమై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చాయి. ఆంధ్రుల చైతన్య వికాసానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి పత్రికలు చేసిన కృషి చిరస్మరణీయమైందని చెప్పొచ్చు.

### ఉపయుక్త గ్రంథసూచి

1. డా.తిరుమల రామచంద్ర (1992). తెలుగు పత్రికలు సాహిత్య సేవ. విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్.

2. దుర్గం రవీందర్ (1985). తెలుగు జర్నలిజం. సమవనం పబ్లికేషన్స్, విజయవాడ.

3. డా.బూదరాజు రాధాకృష్ణ (1995). జర్నలిజం పరిచయం. విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్.

4. ఎస్.హెచ్.సౌభాగ్యమ్మ (1989) మనం మన పాత్రికేయులు, ఎస్.హెచ్.ప్రచురణలు, తిరుపతి.

5. నామాల నాగేశ్వర రావు (2003). తెలుగు జర్నలిజం చరిత్ర 1, 2 సంపుటాలు, ప్రోగ్రెసివ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

6. డా.గజ్జా యోహన్ బాబు (2006). పత్రికా రచన పరిచయ విశేషాలు. దీప్తేజ పబ్లికేషన్స్, విశాఖపట్నం.

7. డా.మద్దూరి సుబ్బారెడ్డి (1982). తెలుగులో జాతీయోద్యమ కవిత్వం. రాగసుధా ప్రచురణలు, తిరుపతి.

International Journal of Academic Research
ISSN: 2348-7666 Vol.2, Issue-3(3), July-September, 2015
*Impact Factor: 1.855*

# Dalit among Dalits: Political Participation of Dalit Women in India

Dr. Dasarathi Bhuiyan, *Madan Mohan Bhuyan, *Research Scolar, P.G. Department of History, Berhampur University, Berhampur-760007, Ganjam, Odisha

***Abstract:***

*The most deprived section of the society is the dalit women. They are the innocent, Poor, illiterate and easy targets for sexual harassment. The women face not just caste violence inflicted on them by the dominant castes, but also state violence. This caste discrimination is inherited by birth. Dalit women are facing multiple oppressions violating their economic, political, social and cultural rights. Besides reservations alone cannot carry forward this democratic process; the provisions for education and employment by the state, will help raise capabilities and awareness among Dalits, together with political mobilization through civil society and political parties. Indian society with thousands of years of its oppressive, anti-human and status quoits history could be changed through democracy, practiced through vibrant self-governing institutions at the village level. However, it is not a quantum jump but a painfully slow process.*

***Keywords:*** *Dr. B.R. Ambedkar , Dalits , Manusmriti , sexual harassment*

## Introduction

According to the Hindu caste hierarchy, there are four castes namely the Brahmins (priestly caste), the Kshatriya (warriors), the Vaishyas (traders and the Shudras ( menial task workers). Below this four tier caste ladder is another rung, who are called the untouchables ( Panchamas). Among the untouchables, the status of women is further eroded and closely linked to the concept of purity. Dalit women are thrice discriminated, treated as untouchables and as outcastes, due to *their caste*, face gender discrimination *being women* and finally economic impoverishment due to *unequal wage disparity*, with low or underpaid labour. This is what the rigid, fundamentalist Hindu promotes through continuation of caste system, imposing the Brahminical values to maintain the caste system.' The creation of a number of Hindu religious books including the *Manusmriti, Atharva Vedas, Vishnu smriti*, and many others like these and their strict compliance by the Brahmans (upper priestly hindu caste), led to a society in which equality between men and women was far from existent. Dr. B.R. Ambedkar, an architect of the Indian constitution, also makes it very clear in his article titled "The rise and fall of Hindu woman" that the root cause of suffering for women in India are these so called Hindu religious. Books like the Manusmriti divide people into a stratified caste system and promote inequality between men and women. According to the *Manusmriti*, women have no right to education, independence, or wealth (n.pag). It not only justifies the treatment of dalit women as a sex object and promotes child marriage, but also